www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 5 సెప్టెంబర్ 2023
5
ఏలూరు

జీలుగుమిల్లి ఉప సర్పంచిగా కుసుమ దుర్గ


ఉపసర్పంచిగా ఎన్నికైన దుర్గ

ప్రజాశక్తి - జీలుగుమిల్లి
జీలుగుమిల్లి పంచాయతీ ఉప సర్పంచిగా వైసిపికి చెందిన కుసుమ దుర్గ ఎన్నికైనట్లు ఇన్‌ఛార్జి ఇఒపిఆర్‌డి సునీల్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం జరిగిన ఉప సర్పంచి ఎన్నికలో పదో వార్డుకు చెందిన కుసుమ దుర్గ ఎన్నికైనట్లు వివరించారు. దుర్గ ఎన్నిక పట్ల ఎంపిపి కోర్స పోశమ్మ, సర్పంచి చిర్రి జగదాంబ, సొసైటీ అధ్యక్షులు బోద శ్రీనివాస్, నేతలు సంధ్యా ప్రసాద్, చక్రి, సత్యనారాయణ అభినందించారు.

సమస్యలు వింటూ.. హామీలిస్తూ

అభివాదం చేస్తున్న నారా లోకేష్

204వ రోజు పశ్చిమలో సాగిన యువగళం పాదయాత్ర
వరికి మద్దతు ధర కల్పిస్తాం
టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్

ప్రజాశక్తి - భీమవరం, ఉండి
సమస్యలు వింటూ.. హామీలిస్తూ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 204వ రోజు సోమవారం జిల్లాలో సాగింది. ఏలూరు జిల్లా నుంచి ఆదివారం రాత్రి జిల్లాలోకి ప్రవేశించిన పాదయాత్ర ఉండి నియోజకవర్గం కోలమూరు వద్ద బస చేసింది. సోమవారం ఉదయం 8.45 నిమిషాలకు పాదయాత్ర ప్రారంభమైంది. ఉండి ఎంఎల్ఎ మంతెన రామరాజు, మాజీ ఎంఎల్ఎ వెంకట శివరామరాజు లోకేష్‌కు పుష్పగుచ్ఛాలు అందజేశారు. వారి ఆధ్వర్యంలో పాదయాత్రకు టిడిపి శ్రేణులు, అభిమానులు, నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో తరలొచ్చారు. లోకేష్ ప్రజల సమస్యలు వింటూ వారికి భరోసానిచ్చేలా హామీలిస్తూ ముందుకు సాగారు. కోలమూరు గ్రామస్తులు లోకేష్‌ను కలిసి సమస్యలపై వినతిపత్రం అందజేశారు. తాగునీటి కోసం ఇబ్బంది పడుతున్నామని వాపోయారు. కోలమూరులో 33 కెవి సబ్‌స్టేషన్ ఉన్నా అధికంగా విద్యుత్ కోతలు విధిస్తున్నారని చెప్పారు. పంట కాల్వలు పూడుకుపోతున్నాయని, దీంతో పంటలకు పూర్తిస్థాయిలో నీరు అందడం లేదని తెలిపారు. వరికి గిట్టుబాటు ధర లేదని, పండిన పంటలకు పరదాలు ఇవ్వకపోవడంతో ధాన్యం తడిసి మొలకలొస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన లోకేష్ మాట్లాడుతూ వాటర్ గ్రిడ్ పథకం ద్వారా ఇంటింటికీ 24 గంటల పాటు తాగునీరు సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. వరికి గిట్టుబాటు ధర అందిస్తామని హామీ ఇచ్చారు. పాదయాత్ర పాములపర్రు మీదుగా ఉండి మెయిన్ సెంటర్‌కు చేరుకుంది. అక్కడ యాత్రకు ఘనస్వాగతం లభించింది. లోకేష్‌ను గజమాలతో సత్కరించారు. అక్కడి నుంచి ఎన్ఆర్‌పి అగ్రహారం వరకూ సాగిన పాదయాత్రలో లోకేష్‌కు అగ్రహారానికి చెందిన జగనన్న ఇళ్ల స్థలాల లబ్ధిదారులు వినతిపత్రం అందజేశారు. అక్కడి నుంచి ఉండి కోట్ల ఫంక్షన్ హాల్ వరకూ యాత్ర సాగింది. అక్కడ లోకేష్ ఆక్వా రైతులతో ముఖాముఖి పాల్గొన్నారు. అనంతరం యాత్ర నరసింహపురం వద్ద భీమవరం నియోజకవర్గంలోకి ప్రవేశించింది. టిడిపి జిల్లా అధ్యక్షులు సీతారామలక్ష్మి, ముఖ్యనేతలు కొళ్ల నాగేశ్వరరావు, మెంటే పార్థసారథి ఆధ్వర్యంలో పాదయాత్రకు ఘనంగా స్వాగతం పలికారు. సుమారు 13 కిలోమీటర్ల మేర పాదయాత్ర సాగింది. నరసింహపురం శ్రీరామ ఆటోమొబైల్స్ వద్ద ఏర్పాటుచేసిన శిబిరంలో లోకేష్ బస చేశారు.

నేడు పాదయాత్ర సాగేది ఇలా

యువగళం పాదయాత్ర మంగళవారం భీమవరం నియోజకవర్గంలో సాగనుంది. సాయంత్రం 4 గంటలకు భీమవరం శ్రీరామ ఆటోమొబైల్స్ వద్ద నుంచి యాత్ర ప్రారంభమవుతుంది. ఐదు గంటలకు భీమవరం ప్రకాశంచౌక్‌లో బహిరంగ సభ, 6.20 నిమిషాలకు పొట్టిశ్రీరాములు విగ్రహం వద్ద డాక్యుమెంట్ రైటర్లతో సమావేశం, 6.35 నిమిషాలకు ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద భవన నిర్మాణ కార్మికులతో సమావేశం, 7.05కు సోమేశ్వరస్వామి దేవాలయం వద్ద బ్రాహ్మణులతో సమావేశం, 7.35లకు తాడేరు బ్రిడ్జి వద్ద స్థానికులతో మాటామంతీ, 7.50కు ఇందిరమ్మకాలనీలో స్థానికులతో సమావేశం, 8.20కు తాడేరు మెయిన్ రోడ్డులో టిడ్కో లబ్ధిదారులతో సమావేశం, 8.50కు తాడేరు సెంటర్‌లో స్థానికులతో మాటామంతీ, 9.35కు తాడేరు అంబేద్కర్ విగ్రహం వద్ద స్థానికులతో సమావేశం. 10.30 నిమిషాలకు బేతపూడి వద్ద శిబిరంలో బస చేస్తారు.

పెట్టుబడి తగ్గించి గిట్టుబాటు ధర కల్పిస్తాం
ఆక్వా రైతులకు టిడిపి నేత లోకేష్ హామీ

ప్రజాశక్తి - భీమవరం
టిడిపి అధికారం చేపట్టిన వెంటనే ఆక్వారంగంపై దృష్టి పెట్టి రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గించి గిట్టుబాటు ధర కల్పిస్తామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. ప్రపంచంలోనే మెరుగైన టెక్నాలజీని అందుబాటులోకి తీసుకొచ్చి ఆక్వారైతులను ఆదుకుంటామని చెప్పారు. యువగళం పాదయాత్ర ఉండి నియోజకవర్గంలో సోమవారం సాగింది. దీనిలో భాగంగా ఉండి కోట్ల ఫంక్షన్ హాల్లో ఆక్వా రైతులతో లోకేష్ ముఖాముఖి నిర్వహించారు. ఆక్వా సాగులో ఎదుర్కొంటున్న సీడ్, ఫీడ్ ధరలు, ఉత్పత్తి, ఎగుమతి, విద్యుత్ ఛార్జీలు, ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు వంటి అనేక సమస్యలను ఆక్వా రైతులు నరేంద్ర, ప్రతాప్, వెంకట సుబ్రహ్మణ్యం, సుబ్బారావు, కాగిత మావుళ్లు, ఫణి లోకేష్‌కు వివరించారు. 2016లో టన్ను ఫీడ్ రూ.60 వేలు, 60 కౌంట్ రొయ్యల ధర రూ.300 ఉంటే ప్రస్తుతం టన్ను ఫీడ్ రూ.90 వేలు, రొయ్యల ధర రూ.220 ఉందని తెలిపారు. కనీస మద్దతు ధర రాక ఆక్వా హాలిడే ఇచ్చే పరిస్థితి వచ్చిందన్నారు. కోల్డ్ స్టోరేజ్‌లు లేక ఇబ్బంది పడుతున్నామని తెలిపారు. ప్రభుత్వ నియంత్రణ లేక సీడ్ క్వాలిటీ తగ్గి రైతులు నష్టపోతున్నామన్నారు. విద్యుత్ ధరలు విపరీతంగా పెంచి రైతులను దోచుకుంటున్నారని, ఖాళీ చెరువులకు కూడా వేలల్లో బిల్లులు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆక్వా ల్యాబ్‌లు లేక ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. చేపల చెరువులు తవ్వుకోవడానికి అనుమతులు ఇవ్వకుండా జగన్ ప్రభుత్వం ఇబ్బంది పెడుతోందన్నారు. దీనిపై స్పందించిన లోకేష్ మాట్లాడుతూ జగన్ వైరస్ వల్ల ఆక్వారంగం సంక్షోభంలో పడిందన్నారు. జగన్ సీడ్, ఫీడ్ ధరలు విపరీతంగా పెంచారన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఫీడ్ కంపెనీలతో మాట్లాడి పెట్టుబడి తగ్గించే చర్యలు తీసుకుంటామన్నారు. ఆక్వాజోన్, నాన్ ఆక్వా జోన్‌తో సంబంధం లేకుండా యూనిట్ విద్యుత్ రూ.1.50కే అందిస్తానని తెలిపారు. ఆక్వా యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామన్నారు. గతంలో మాదిరిగానే ట్రాన్స్‌ఫార్మర్లు ఇస్తామన్నారు. ఆక్వా రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేసి నాణ్యమైన సీడ్ తీసుకొస్తామన్నారు. సీడ్, ప్రాసెసింగ్ యూనిట్లకు కావాల్సిన అన్ని రాయితీలు, ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు. ఉండి ఎంఎల్ఎ మంతెన రామరాజు మాట్లాడుతూ ఆక్వా రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో శ్రీకాకుళం ఎంపీ రామ్మోహన్ నాయుడు, పాలకొల్లు ఎంఎల్ఎ నిమ్మల రామానాయుడు, మాజీ ఎంఎల్ఎ వేటుకూరు వెంకట శివరామరాజు. మాజీ ఎంఎల్‌సిలు అంగర రామ్మోహన్‌రావు, పాందువ్వ శ్రీను, కనుమూరి భరత్, కొత్తపల్లి నాగరాజు, రైతులు పాల్గొన్నారు.

ఆక్వా రైతుల ముఖాముఖిలో చేపలతో లోకేష్

సచివాలయ సిబ్బంది పనితీరుపై దృష్టి సారించాలి

ఏలూరు టౌన్: జిల్లాలోని సచివాలయాల సిబ్బంది పనితీరుపై కమిషనర్లు, ఎంపిడిఒలు ప్రత్యేక దృష్టి సారించాలని సచివాలయాల శాఖ జిల్లా నోడల్ అధికారి రమణ తెలిపారు. సోమవారం జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఒలతో గూగుల్ మీట్ నిర్వహించారు. సచివాలయ ఉద్యోగుల పనితీరు పై ఆరోపణలు వస్తున్నందువల్ల నిరంతరం పర్యవేక్షించాలని రమణ సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌డిఒలు ఎం.రాజు, వెంకటరత్నం, ఎంపిడిఒలు పాల్గొన్నారు.

వినతులు స్వీకరిస్తున్న లావణ్యవేణి

నిర్ణీత సమయంలో అర్జీలు పరిష్కరించాలి
ఇన్‌ఛార్జి కలెక్టర్ బి.లావణ్యవేణి

ప్రజాశక్తి - ఏలూరు
జగనన్నకు చెబుదాం-స్పందన దరఖాస్తులను నాణ్యతతోపాటు నిర్ణీత సమయంలో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ బి.లావణ్యవేణి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని గోదావరి సమావేశ మందిరంలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమంలో లావణ్యవేణితోపాటు డిఆర్ఒ ఎవిఎన్ఎస్.మూర్తి, డిఆర్‌డిఎ పిడి ఆర్.విజయరాజు, జెడిపి సిఇఒ కె.రవికుమార్, ఆర్‌డిఒ కె.పెంచలకిషోర్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సత్యనారాయణ ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా 320 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి కలెక్టర్ లావణ్యవేణి మాట్లాడుతూ వినతులను పరిశీలించి నాణ్యతతో వాటి పరిష్కారానికి సంబంధించిన ఫొటోతో సహా అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. ఐకెపిఎస్, రీసర్వే, రెవెన్యూ సర్వీసెస్ సంబంధించిన అంశాలను పెండింగ్ లేకుండా చూడాలని తహశీల్దార్లను ఆదేశించారు.

అధిక ధరలు, విద్యుత్ ఛార్జీలు తగ్గించాలి
సిపిఎం ఆధ్వర్యాన ధర్నాలు

అధిక ధరలు తగ్గించాలని, అందరికీ ఉపాధి చూపాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో సమరభేరిలో భాగంగా మున్సిపల్, తహశీల్దార్ కార్యాలయాల వద్ద సోమవారం ధర్నాలు నిర్వహించారు. అనంతరం వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నేతలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరును ఎండగట్టారు.

టి.నర్సాపురంలో..

ప్రజాశక్తి - టి.నర్సాపురం
మండలంలో భూసమస్యలు పరిష్కరించాలని, పేదలు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలివ్వాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం సోమవారం ధర్నా నిర్వహించారు. ముఖ్యఅతిథి ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎ.రవి మాట్లాడుతూ గిరిజనులు, పేదలు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలివ్వాలని, వ్యవసాయ భూములకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. మంగళిమెట్ట సాగు భూములకు పట్టాలివ్వాలన్నారు. పెంచిన విద్యుత్ ఛార్జీలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు అనుమోలు మురళి, మడకం సుధారాణి, పూసం బూదెమ్మ, తుట్టి దుర్గమ్మ, పాయం బూదెమ్మ పాల్గొన్నారు.

పెదపాడు: పెట్రోల్, డీజిల్, గ్యాస్, ఇతర నిత్యావసర సరుకుల ధరలు, పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కె.శ్రీనివాస్ మాట్లాడారు. అనంతరం తహశీల్దార్ విజయకుమార్‌రాజుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు గుండపనేని సురేష్, షేక్ కరీముల్లా, రెడ్డి లక్ష్మణరావు, ముసునూరు కొండలరావు, షేక్ షఫీరా పాల్గొన్నారు.

పెదవేగి: అధిక ధరలు, నిరుద్యోగంపై సమరభేరిలో భాగంగా విజయరాయిలో సిపిఎం కార్యకర్తలు సచివాలయం వద్ద నిరసన చేపట్టారు. అనంతరం సచివాలయ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు ఎ.అప్పలస్వామి మాట్లాడారు. కార్యక్రమంలో రమణమ్మ, ధనమ్మ, వెంకటేశ్వరరావు, కృష్ణంరాజు పాల్గొన్నారు.

చింతలపూడి: మతోన్మాద మోడీ ప్రభుత్వం అధిక ధరలు, నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో ఘోరంగా విఫలమైందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డిఎన్‌విడి.ప్రసాద్ విమర్శించారు. ఆ పార్టీ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నేతలు ఎస్.సూర్యకుమార్, సత్యనారాయణ, రాధ, జోషి పాల్గొన్నారు.

భీమడోలు: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాల వల్ల నిత్యావసర వస్తువుల ధరలు, నిరుద్యోగం పెరిగాయని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.లింగరాజు ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఎం సమరభేరిలో భాగంగా సేకరించిన సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ ఎం.ఇందిరాగాంధీకి అందజేశారు. కార్యక్రమంలో నేతలు పి.ప్రసాద్, సుమన్, వెంకట్ పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం: పేదలకు ఎర్రకాలువ ప్రాజెక్ట్ మిగులు భూములు పంచాలని, ఇళ్ల స్థలాల పట్టాలివ్వాలని, ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించాలని సిపిఎం మండల, పట్టణ కమిటీల ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అందుగుల ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన ధర్నానుద్దేశించి ఆ పార్టీ మండల కార్యదర్శి ఎం.జీవరత్నం, పట్టణ కన్వీనర్ పి.సూర్యారావు మాట్లాడుతూ విద్యుత్ రంగాన్ని ప్రయివేటీకరణ చేయకుండా ఆపాలని డిమాండ్ చేశారు. టిడ్కో ఇళ్లను తక్షణం అర్హులకు అందజేయాలని కోరారు. కార్యక్రమంలో నేతలు జోడే సూర్యచంద్రరావు, పఠాన్ మస్తాన్, సిహెచ్.మాణిక్యాలరావు, సిహెచ్.లక్ష్మీనారాయణ, వంగ గోపీ, ఎస్‌కె.మాబుసుభాని, కె.సుబ్బారావు, ఎ.రామచంద్రరావు, యు.సత్యనారాయణ, కె.రామారావు, బి.గంగరాజు పాల్గొన్నారు.

పోలవరంలో..

కుక్కునూరు: పెంచిన విద్యుత్, గ్యాస్, పెట్రోల్, నిత్యావసర సరుకుల ధరలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యాన స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి వై.నాగేంద్రరావు మాట్లాడారు. తహశీల్దార్ ప్రమద్వరకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో నాయకులు పి.లక్ష్మయ్య, వై.సాయికిరణ్, లక్ష్మణ్‌రావు, వలీపాషా పాల్గొన్నారు.

వేలేరుపాడు: పెంచిన ధరలను తగ్గించాలని, నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యాన తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం అందించారు. నేతలు మడివి దుర్గారావు, ధర్ముల రమేష్, కె.ప్రకాష్, ఎస్.లింగయ్య, ఎస్.ప్రసాద్, నాగులు, జి.నరసయ్య, సావిత్రి పాల్గొన్నారు.

ఉంగుటూరు: పెరిగిన ధరలను తక్షణం తగ్గించాలని, ప్రజలందరికీ ఉపాధి చూపాలని సిపిఎం సీనియర్ నాయకులు గుత్తికొండ వెంకటకృష్ణారావు కోరారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో నేతలు ఎస్.అప్పారావు, కోర్ని అప్పారావు, నక్క సుబ్బారావు పాల్గొన్నారు.

బుట్టాయగూడెంలో

నూజివీడు: సిపిఎం సమరభేరిలో భాగంగా స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం ఇన్‌ఛార్జి తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.రాజు మాట్లాడగా పట్టణ కార్యదర్శి ఎన్ఆర్.హనుమానులు, నేతలు నందూరి పద్మాంజలి, ఎన్.నరసింహ, మరియదాసు, పుట్టి శోభనాద్రి పాల్గొన్నారు. కార్యక్రమానికి బార్ అసోసియేషన్ నాయకులు మడుపల్లి బసవరావు సంఘీభావం తెలిపారు.

నిడమర్రు: సిపిఎం ఆధ్వర్యాన తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. కోన శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ధర్నానుద్దేశించి ఆ పార్టీ మండల కన్వీనర్ నారపల్లి రమణరావు మాట్లాడారు. తహశీల్దార్ సాయిరాజుకు వినతిపత్రం అందించారు. గవర సత్యనారాయణ, కంచ వరప్రసాద్, లావేటి సోంబాబు, కమిలి నాని, అజయ్, వెలగలేటి మోహన్ పాల్గొన్నారు.

పోలవరం: సిపిఎం ఆధ్వర్యాన తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర నేత టి.క్రాంతి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోటాపోటీగా ధరలు పెంచుతూ ప్రజల నడ్డి విరుస్తున్నాయని విమర్శించారు. ఉద్యోగాల భర్తీకి ఇచ్చిన హామీలు అటు మోడీ, ఇటు జగన్ గాలికొదిలేశారన్నారు. పోలవరం నిర్వాసితులకు తక్షణం న్యాయం చేయాలని కోరారు. సిపిఎం మండల కార్యదర్శి వెంకట్రావు మాట్లాడుతూ గిరిజనుల సాగులో ఉన్న ఎల్‌టిఆర్ భూములకు సాగు పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ బి.సుమతికి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో నేతలు మిడియం గంగాదేవి, తామా బాలరాజు, బొరగం భూచంద్రరావు, మిడియం పండు పాల్గొన్నారు.

నూజివీడులో..

ఏలూరులో..

జీలుగుమిల్లి: సిపిఎం సమరభేరిలో భాగంగా స్థానిక పార్టీ కార్యాలయం నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ధర్నా చేపట్టారు. మండల కార్యదర్శి తెల్లం దుర్గారావు మాట్లాడారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. నేతలు కె.విజయలక్ష్మి, గుండు గంగరాజు, ఎన్.అప్పారావు, సిహెచ్.కొండలరావు, కారం దుర్గ, జయమ్మ, ఎన్.నిర్మల, తెల్లం సంకురుడు పాల్గొన్నారు.

ఏలూరు అర్బన్: చెత్త పన్ను రద్దు చేయాలనీ, ప్రజలపై పన్నుల భారం, ధరల భారం తగ్గించాలని సిపిఎం నగర కార్యదర్శి పి.కిషోర్ డిమాండ్ చేశారు. నగరంలో ప్రజల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ స్థానిక కార్పొరేషన్ కార్యాలయం వద్ద బి.సోమయ్య అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ నగరంలో రోడ్లన్నీ కొద్దిపాటి వర్షానికే జలమయమవుతున్నాయన్నారు. డ్రెయినేజీ, తాగునీరు, పందులు, కుక్కల బెడద సమస్యలు పరిష్కరించాలన్నారు. పెంచిన ఇంటి, నీటి పన్నులను తగ్గించాలని డిమాండ్ చేశారు. టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు వెంటనే స్వాధీనం చేయాలని డిమాండ్ చేశారు. నేతలు పి.ఆదిశేషు, వి.సాయిబాబు, కె.రామాంజనేయులు, బి.జగన్నాథరావు, వైఎస్.కనకారావు, ఎం.శ్రీనివాసరావు, ఎం.ఇస్సాక్, పి.రవికుమార్, మీసాల సత్యం, లక్ష్మీ కుమారి, నాగమణి పాల్గొన్నారు.

ముసునూరు: ప్రజలపై భారాల మోత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సర్వసాధారణంగా మారిందని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.రాజు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ధర్నా నిర్వహించి తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. కంచర్ల దుర్గారావు, కంచర్ల శ్రీను, పి.కుటుంబరావు, మారీష్‌రావు, సిహెచ్.శ్రీను పాల్గొన్నారు.

బుట్టాయగూడెం: ఏజెన్సీలో భూవివాదాలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు కారం భాస్కర్ అధ్యక్షత వహించగా డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు వై.రాము మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధిక ధరలు, నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో ఘోరంగా విఫలమైందని విమర్శించారు. ఒకే దేశం.. ఒకే పన్ను అంటూ అన్ని వస్తువులపై జిఎస్‌టి మోపి సామాన్యులను ధరాఘాతానికి గురి చేసిందన్నారు. విద్యకు ఉపాధి కల్పించాలన్నారు. కేంద్ర విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలన్నారు. సర్దుబాటు పేరుతో రాష్ట ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మండల కార్యదర్శి తెల్లం రామకృష్ణ మాట్లాడుతూ సామాన్యులు ధరల పెరుగుదలతో సతమతమవుతున్నారన్నారు. పోడు, ఎల్‌టిఆర్, 1/70 భూములకు హక్కు పట్టాలు ఇవ్వాలన్నారు. అనంతరం తహశీల్దార్ ఎస్ఎస్ శాంతికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నేతలు తామా ముత్యాలమ్మ, కోరస జలపాలు, పోలోజు నాగేశ్వరరావు, కొయ్యల శ్రీను, పొడియం రాజు, తాటి రాంబాబు, మడివి నరేంద్ర పాల్గొన్నారు.

కలిదిండి : అధిక ధరలకు వ్యతిరేకంగా సిపిఎం ఆధ్వర్యాన కలిదిండి ప్రధాన సెంటర్ నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ప్రజల నుండి సేకరించిన వందలాది సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి శేషపు మహంకాళిరావు మాట్లాడగా వీరవల్లి భాస్కరరావు, వెంకటేశ్వరరావు, జక్కుల మహేష్, చిన్నం శ్రీకాంత్, సత్యనారాయణ, కె.శ్రీనివాసరావు, వి.వరలక్ష్మి, ఎస్.మహాలక్ష్మీ, గంటా సోమయ్య, జె.ఏసు, జి.అనిల్‌కుమార్, పి.గోపి పాల్గొన్నారు.

ఆగిరిపల్లి: సిపిఎం ఆధర్యాన స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి సిహెచ్.శివనాగరాజు మాట్లాడారు. అనంతరం డిప్యూటీ తహాశీల్దార్ జి.పవన్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నేతలు సత్తు కోటేశ్వరరావు, గంటా పాపారావు, జలసూత్రం గోపాలరావు, షేక్ జహాంగీర్ భాషా, రాజులపాటి చంటి, రవీంద్ర పాల్గొన్నారు.

ముదినేపల్లి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ధరలు తగ్గించాలని మండల వ్యసాయ కార్మిక సంఘం కార్యదర్శి చిన్నం మాధవ తహాశీల్దార్ కె.శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు.

కార్మికుని కుటుంబానికి పరిహారం చెల్లించాలని నినదిస్తున్న నేతలు

పామాయిల్ ఫ్యాక్టరీలో కార్మికుడు దుర్మరణం
రూ.50 లక్షలు పరిహారం ఇవ్వాలి : సిఐటియు

ప్రజాశక్తి - చింతలపూడి
గోద్రేజ్ పామాయిల్ ఫ్యాక్టరీలో కార్మికుడు ప్రమాదవశాత్తూ మృతి చెందిన ఘటన సోమవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. దీనికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. ఒడిశ్శాకు చెందిన సోహెల్‌శెట్టి (22) మండలంలో సీతానగరం సమీపంలోని ఉన్న గోద్రేజ్ పామాయిల్ ఫ్యాక్టరీలో పని చేస్తున్నాడు. విధి నిర్వహణలో ఉండగా బాయిలర్ బెల్ట్‌లో పడిపోయాడు. దీన్ని గమనించిన తోటి కార్మికులు హుటాహుటీన సత్తుపల్లి ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం చింతలపూడి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అయితే సోహెల్‌శెట్టి మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటన తెలియగానే జిల్లా పరిశ్రమల అధికారి త్రినాధ్‌రావు, కార్మిక శాఖాధికారి జి.సత్యనారాయణ, తహశీల్దార్ కృష్ణజ్యోతి, ఎస్ఐ ప్రసాద్, విఆర్ఒ తదితరులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రిలో ఉన్న సోహెల్‌శెట్టి మృతదేహాన్ని పరిశీలించారు. మృతుని కుటుంబ సభ్యులకు సమాచారం అందించామని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రూ.50 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలి
సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డిఎన్‌విడి.ప్రసాద్

సీతానగరం గోద్రెజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ పరిశ్రమలో మరణించిన ఒడిశ్శా కార్మికుడు సోహెల్‌శెట్టి కుటుంబానికి రూ.50 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి, గోద్రెజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు డిఎన్‌విడి.ప్రసాద్ డిమాండ్ చేశారు. కార్మికుని మృతదేహాన్ని చింతలపూడి ప్రభుత్వాసుపత్రిలో సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ కార్మికుని మృతి బాధాకరమన్నారు. పరిశ్రమ యాజమాన్యం సరైన రక్షణ చర్యలు చేపట్టకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందన్నారు. తెల్లవారుజామున మెయింటినెన్స్, క్లీనింగ్ పనులు ఎలా చేయిస్తారని ప్రశ్నించారు. పరిశ్రమలను నిరంతరం తనిఖీలు చేయాల్సిన ఫ్యాక్టరీస్ డిపార్టుమెంట్‌ను నిర్వీర్యం చేసేలా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వలస కార్మికులకు కనీస రక్షణ సౌకర్యాలు కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు ఇటువంటి సంఘటనల పట్ల కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట సిఐటియు నాయకులు సయ్యద్ జఫ్రుల్లా, ఎం.బాలరాజు, యూనియన్ కార్యదర్శి పెద్దరాజు, నాగరాజు, తాతారావు, రామ్‌కుమార్, ముజీబ్, సుబ్బారావు, రమేష్ తదితరులు ఉన్నారు.

కార్మికుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి
సిపిఎం జిల్లా కార్యదర్శి రవి

సీతానగరం గోద్రెజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ పరిశ్రమలో ప్రమాదం జరిగి మరణించిన సోహెల్‌శెట్టి కుటుంబానికి రూ.50 లక్షలు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి డిమాండ్ చేశారు. కార్మికుని మృతి బాధాకరమన్నారు. ప్రభుత్వం తక్షణం స్పందించి నష్టపరిహారం ఇప్పించాలని డిమాండ్ చేశారు.

ప్రమాదస్థలిని పరిశీలిస్తున్న తహశీల్దార్, ఎస్ఐ

నేడు ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు

భీమడోలు : అన్నేవారిగూడెం ఎంపిపి ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన షేక్ మస్తాన్ జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. ఈనెల 5వ తేదీన ఏలూరులో నిర్వహించనున్న కార్యక్రమంలో జిల్లా అధికారుల చేతుల మీదుగా అవార్డును స్వీకరించనున్నారు.

సూరప్పగూడెం గ్రామానికి చెందిన మండే సుధాకర్ గతంలో పూళ్ళలో పనిచేసే సమయంలో రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికయ్యారు. తన వంతు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మండే సుధాకర్‌ను భీమడోలు మానవత శాఖ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా మంగళవారం సన్మానించనుంది.

మండవల్లి : కానుకొల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భౌతిక శాస్త్రం ఉపాధ్యాయుడు కొరేశ్ శ్యాంప్రసాద్‌కు ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందింది. జిల్లా స్థాయిలో నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికలో ఆయన ఉత్తమ పురస్కారానికి ఎంపికై కలెక్టర్ చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకోనున్నారు.

'ఐటి నోటీసులతో చంద్రబాబు అవినీతి బట్టబయలు'

టి.నరసాపురం : ఐటీ నోటీసులతో చంద్రబాబు నాయుడు అవినీతి బట్టబయలైందని పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు విమర్శించారు. మండలంలోని అప్పలరాజుగూడెంలో సోమవారం నిర్వహించిన 'గడపగడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజధాని నిర్మాణం పేరుతో రూ.118 కోట్లు దోచుకున్నాడని, అందుకు ఐటి నోటీసులు జారీ చేసిందని తెలిపారు. ఐటీ నోటీసులతో చంద్రబాబు అవినీతి బయట పడిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఓ.లక్ష్మి వెంకటేశ్వరావు, వైసిపి మండల కన్వీనర్ శ్రీను రాజు, ఎంపిటిసి కె.రామ భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

టి.నరసాపురం ఎస్ఐగా సురేంద్రకుమార్

టి.నరసాపురం : టి.నరసాపురం ఎస్ఐగా బి.సురేంద్ర కుమార్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. పెనుమంట్ర మండలంలో పని చేస్తూ బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఇప్పటివరకూ పనిచేసిన ఎస్ఐ కె.సతీష్ కుమార్ తూర్పు గోదావరి జిల్లా గోపాలపురం మండలానికి బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

పోలవరం : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని సోమవారం ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి, ఎఇ సిహెచ్ శ్రీనివాసుబాబులు పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి మధ్యాహ్న భోజన నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం భోజనాన్ని, స్టాక్ రూమ్‌ను పరిశీలించారు. విద్యార్థులకు అందించే భోజనం నాణ్యత విషయంలో రాజీపడేది లేదని స్పష్టం చేశారు. మెనూ సక్రమంగా అమలు చేయాలని, నాణ్యమైన భోజనం అందించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మదర్స్ కమిటీ సభ్యులు, ఎంఇఒ, హెచ్‌ఎం, టీచర్స్ పాల్గొన్నారు.

విద్యార్థులకు కౌన్సెలింగ్

ఏలూరు : కాలేజీల్లో తరగతులు జరిగే సమయంలో క్లాసులకు డుమ్మా కొట్టి వీధుల్లో తిరుగుతున్న విద్యార్థులను గుర్తించి, సదరు కాలేజీ ప్రతినిధుల సమక్షంలో 3 టౌన్ పోలీసులు కౌన్సెలింగ్ నిర్వహించారు. కాలేజీ సమయంలో క్లాసులు మానేసి తిరగటం విలువైన సమయాన్ని వృథా చేసుకోవడమేనని తెలియజేశారు. విద్యార్థుల గైర్హాజరును ఎప్పటికప్పుడు నమోదు చేసి తల్లిదండ్రులకు తెలియపరచాలని కాలేజీ యాజమాన్యానికి తెలిపారు. విద్యార్థులు సన్మార్గంలో నడుచుకునేటట్టు చర్యలు తీసుకోవాలని కాలేజీ యాజమాన్యానికి సూచించారు.

పోరాటాలకు సిద్ధం కావాలి : సిపిఐ

ఏలూరు అర్బన్ : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక, మతోన్మాద చర్యలకు నిరసనగా సిపిఐ కార్యకర్తలు పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ జిల్లా ఇంఛార్జి, జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ తెలిపారు. గడిచిన తొమ్మిది సంవత్సరాల కాలంలో మోడీ నాయకత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం రైతులకు, యువతకు, దేశ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా వైఫల్యం చెందిందని ఆమె విమర్శించారు. సోమవారం స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవనంలో జిల్లా సిపిఐ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈనెల 8వ తేదీన తిరుపతిలో జరిగే బహిరంగ సభకు జిల్లా నుంచి సిపిఐ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని సమావేశంలో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగ ప్రభాకర్, జిల్లా కార్యదర్శి కృష్ణ చైతన్య పాల్గొన్నారు.

ప్రతినెలా ఆరోగ్యమిత్ర పురస్కారాలు

ఏలూరు : వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ, ఆరోగ్య ఆసరా పథకాల అమల్లో భాగంగా వైద్యం కోసం వచ్చే ఆరోగ్యశ్రీ లబ్ధిదారులకు నిరంతరం ఆరోగ్యమిత్రగా అందించిన ఉత్తమ సేవలకు గాను ప్రతి నెల ఒకరికి రాష్ట్ర ప్రభుత్వం సేవా ఆరోగ్యమిత్ర పురస్కారాలను అందిస్తుందని జిల్లా ఇంఛార్జి కలెక్టర్ బి.లావణ్యవేణి తెలిపారు. స్థానిక గోదావరి సమావేశ మందిరంలో సోమవారం ఈమేరకు జులై నెలకు సంబంధించి ఏలూరు విజయ ఆసుపత్రిలో ఆరోగ్యమిత్రగా పనిచేస్తున్న చింతా రేవతిదేవికి నగదు పురస్కారం కింద రూ.5 వేలు నగదుతో పాటు సర్టిఫికెట్‌ను ఇంఛార్జి కలెక్టర్ లావణ్యవేణి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎవిఎన్ఎస్ మూర్తి, జిల్లా కో-ఆర్డినేటర్ డా.ఐ.రాజీవ్ పాల్గొన్నారు.

చెట్టు పట్టాల మంజూరు కోరుతూ వినతి

ఏలూరు అర్బన్ : దళిత, వెనుకబడిన వర్గాల మహిళా రైతులు సాగు చేసుకునే జీడి, మామిడి చెట్లు నాశనం చేసిన ఫారెస్టు సిబ్బందిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని, నష్టపరిహారం చెల్లించే విధంగా ఆదేశించి, చెట్టు పట్టాలు మంజూరు చేయాలని దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు రవి ప్రకాష్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం ఏలూరు కలెక్టరేట్‌లో స్పందనలో జిల్లా రెవెన్యూ అధికారి సత్యనారాయణ మూర్తికి వినతిని అందజేశారు.

నూకాలమ్మకు బంగారు పుస్తెలతాడు

జంగారెడ్డిగూడెం : స్థానిక బుట్టాయగూడెం రోడ్డులో ఉన్న నూకాలమ్మ ఆలయానికి పట్టణ ప్రముఖులు సాయిచంద్ర జ్యూయలర్స్ పిపిఎన్ చంద్రరావు కుటుంబ సభ్యులు బంగారు పుస్తెలతాడును అందించారని ఆలయ కమిటీ ఛైర్మన్ డాక్టర్ రాజాన సత్యనారాయణ తెలిపారు.

నేరాలు – ఘోరాలు

మహిళపై దాడికి పాల్పడిన వారిపై కేసు

జీలుగుమిల్లి : పాత గొడవలు నేపథ్యంలో మహిళపై చెయ్యి చేసుకున్న ఘటనలో పలువురిపై సోమవారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ములగలంపల్లి గ్రామానికి చెందిన ఓ మహిళను అదే గ్రామానికి చెందిన పలువురు ఆమె ఇంటికి వెళ్లి కొట్టి చంపుతామని బెదిరించినట్లు ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

భర్తపై భార్య దాడి

నూజివీడు రూరల్ : నిత్యం మద్యం తాగి విచక్షణారహితంగా దాడి చేస్తూ ఉండటంతో తట్టుకోలేని భార్య చెక్కతో దాడి చేసిన ఘటన సోమవారం చోటు చేసుకుంది. పట్టణానికి చెందిన నాగరాజు(40) నిత్యం మద్యం సేవిస్తూ, గొడవ చేస్తూ ఉండటంతో ఓపిక నశించిన భార్య చెక్కతో దాడి చేయడంతో నాగరాజుకు తీవ్ర గాయాలయ్యాయి. సమీపంలోని వారు నూజివీడు ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వ్యక్తి ఆత్మహత్య

ఏలూరు స్పోర్ట్స్ : భర్తపై అనుమానంతో భార్య పోలీసులకు ఫిర్యాదు చేయడంతో, పోలీసుల ఒత్తిడి తాళ్లలేక భర్త రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడని బంధువులు ఆరోపిస్తున్నారు. భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకే వారికి కౌన్సెలింగ్ ఇచ్చామని అంతేగాని ఒత్తిడి తీసుకురాలేదని, అసత్య ప్రచారాలు చేయవద్దని ఈ ఘటనపై డిఎస్‌పి ప్రత్యేకంగా ప్రెస్ నోట్‌ను రిలీజ్ చేశారు.

తల్లిదండ్రుల చెంతకు బాలుడు

ఏలూరు స్పోర్ట్స్ : శాంతి నగర్‌లో 13వ రోడ్డుకు చెందిన షణ్ముఖ్ నాలుగేళ్ల బాలుడు ఆడుకుంటూ తప్పిపోయాడు. దీంతో తండ్రి మూడో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న విజయలక్ష్మి బాలుడు కోసం గాలింపు చర్యలు చేపట్టి బాలుడును తల్లిదండ్రులకు అప్పగించారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

'గురువుపై గురి – విద్యా వ్యవస్థకు ఉరి'

నేడు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా..

ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిల్లో ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుంది. చాలా మంది ఉపాధ్యాయులు సత్కారాలు అందుకుంటున్నారు. సంతోషం... కానీ ఈ ఒక్కరోజు సత్కారాలు, సన్మానాలు, శాలువాలు, పూల దండలు మిగిలిన 364 రోజులు గురువులపై చేస్తున్న, చేయిస్తున్న దాడులను, విద్యా వ్యవస్థలో జరుగుతున్న వినాశనాన్ని, సమాజంలో గురువులపై చేస్తున్న వ్యతిరేక ప్రచారాన్ని మరిపించగలవా?

ఒకసారి చరిత్రలోకి వెళితే అనాది కాలం నుంచి గురువుకు సమాజంలో ఒక సముచిత స్థానం ఉంది. నాటి వేద పాఠశాలల కాలం నుంచి నేటి విశ్వ విద్యాలయాల కాలం వరకూ గురువు స్థానం మరే విధంగానూ భర్తీ చేయలేనిది. పసి హృదయంతో బడికి వచ్చే బాల బాలికలకు ప్రపంచాన్ని పరిచయం చేసి, బాధ్యత గల పౌరునిగా ప్రపంచానికి పరిచయం చేసేది ఉపాధ్యాయుడే.

తరగతి గది అనే ఖార్ఖానాలో నిత్యం శ్రమించే శ్రామికుడు.. జ్ఞాన గనిలో ఆణిముత్యాలను వెలికి తీసే కార్మికుడు.. పాఠశాల అనే పొలంలో అక్షర సేద్యం చేసి, భవిష్యత్ తరాల కోసం జ్ఞానం అనే ఆహారాన్ని పడించే రైతు.. బాలల మేధస్సుకు, సృజనాత్మకతను జోడించి సరికొత్త ఆవిష్కరణల వైపు వారి ఆలోచనలను నడిపే శాస్త్రవేత్త.. సమాజంలో ఉన్న చెడు ప్రభావం పిల్లలపై పడకుండా చూస్తూ.. సమాజ ఆరోగ్యం కోసం నిత్యం ఆలోచించే వైద్యుడు.. పిల్లల్లోని వ్యక్తి గతంగా ఉండే ప్రత్యేకతలను గుర్తించి ఆ రంగంలో వారి సామర్థ్యాలు పెంపొందించే ఇంజనీరు.. ఉపాధ్యాయుడికి తన పనిలో శారీరక శ్రమ లేకపోవచ్చు. అంత మాత్రం చేత ఉపాధ్యాయ వృత్తి అంత సులువైనదేమీ కాదు. ప్రతి క్షణం మేథోమథనం చేయగలిగిన వారే ఉపాధ్యాయ వృత్తిలో రాణించగలరు. ఉపాధ్యాయుడు కుల, మత, జాతి, ప్రాంత, లింగ, వర్గ, వర్ణ విభేదాలు లేకుండా విద్యార్థిగా తన దగ్గరకు వచ్చే ప్రతి బిడ్డలోనూ తన బిడ్డను చూసుకుంటాడు. ఏ మాత్రం పక్షపాతం లేకుండా ప్రతి విద్యార్థి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆశపడతాడు. తన విద్యార్థుల విజయాన్ని తన విజయంగా ఆస్వాదిస్తాడు, ఆనందిస్తాడు. నేటి విద్యా వ్యవస్థ సాంకేతికత పేరుతో కొత్త పుంతలు తొక్కుతున్నప్పటికీ, ఈ సాంకేతికతలో భాగంగా మన పాఠశాలల్లో ఉన్న కంప్యూటర్లు, స్మార్ట్ టీవీలు, ట్యాబ్‌లు ఇవేవీ ఉపాధ్యాయునికి ప్రత్యామ్నాయ మార్గాలు కావు, కానేరావు. ఉపాధ్యాయుడు మాత్రమే సమాజ స్థితిని, గతిని మార్చగలడు. ఆ మేరకు భావి తరాల మెదళ్లలో చైతన్యపు విత్తులు నాటగలడు, వినూత్న ఆలోచనలను పుట్టించగలడు. అందుకే నాటి సమాజంలో ఉపాధ్యాయునికి సముచిత స్థానం దక్కింది. తల్లి, తండ్రి, గురువు, దైవం అని ఆ దేవుని కన్నా ముందు స్థానాన్ని గురువుకి కల్పించడం జరిగింది. రాచరికపు రోజుల్లో కూడా రాజుల నుంచి ప్రత్యేకమైన గౌరవాన్ని గురువులు పొందగలిగారు.

ప్రస్తుత కాలంలో సైతం కొన్ని దేశాలు ఉపాధ్యాయులను అంతే గౌరవంగా చూస్తున్నాయి. కొన్ని దేశాల్లో ఉపాధ్యాయుల కోసం ప్రత్యేక చట్టాలు ఉన్నాయి. కొన్ని దేశాలు ఉపాధ్యాయులుగా పనిచేసే వారికి ప్రత్యేకమైన సౌకర్యాలు కల్పించాయి. కానీ మన దేశంలో ముఖ్యంగా మన రాష్ట్రంలో ఉపాధ్యాయుని పట్ల గౌరవం నానాటికీ తగ్గిపోతుంది. దానికి కారణం కూడా ఈ ప్రభుత్వాలే, ఈ విద్యా విధానాలే. గత కొంత కాలంగా విద్యా విధానంలో జరుగుతున్న వినాశకరమైన సంస్కరణల అమలు ఉపాధ్యాయుల మీద ప్రభుత్వానికి ఏ మేరకు గౌరవం ఉందో చెప్పకనే చెబుతున్నాయి. కరోనా కాలంలో బ్రాందీ షాపుల వద్ద కాపలా పెట్టడం నుంచి పిఆర్‌సి పోరాటం సమయంలో వార్తా పత్రికల్లో, మీడియాలో విషం చిమ్మడం వరకూ, 117 జిఓ అమలు చేయడం దగ్గర నుంచి పాఠశాల విద్యా శాఖ కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్‌ను ప్రయోగించడం వరకూ, ఇచ్చిన మాట ప్రకారం సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని నిరసన తెలిపే వారిపై కేసులు పెట్టడం దగ్గర నుంచి మూడు నెలల జీతాలు పెండింగ్‌లో ఉంచడం వరకూ ప్రతి విషయంలోనూ మన గౌరవానికి భంగం కలిగించింది ఈ ప్రభుత్వం.

ఈ ప్రభుత్వం చేసే విష ప్రచారం వల్లే నేడు ప్రజల దృష్టిలో కూడా ఉపాధ్యాయుని విలువ మారారు. ప్రజల సొమ్మును దోచుకుంటున్న దోపిడీదారులుగా భావించబడుతున్నారు. ఈ ప్రభుత్వ విధానాల వల్లే విజ్ఞానాన్ని పంచే గురువు నేడు జీవిత మారుతున్నాడు. అజ్ఞానాన్ని పారద్రోలే గురువు అచేతనంగా మిగిలిపోయాడు.

సమాజంలో ఉపాధ్యాయుని గౌరవాన్ని నానాటికీ తగ్గిస్తూ నేడు కేవలం ఈ ఒక్కరోజు చేసే సత్కారాలు ఈ సమాజంలో ఉపాధ్యాయునికి గత గౌరవాన్ని తీసుకు రాగలవా? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. ఏది ఏమైనా ఈ ప్రభుత్వం 'ఉపాధ్యాయులపై పెట్టిన గురి – ప్రభుత్వ విద్యా వ్యవస్థకు ఉరి' కాకూడదు. ఇప్పుడు మనల్ని మనం కాపాడుకుంటూ విద్యా వ్యవస్థను కాపాడాల్సిన బాధ్యత ప్రతీ ఉపాధ్యాయుని పైనా ఉంది. ఆ దిశగా అడుగులు వేస్తారని ఆశిస్తూ.. మరోసారి అందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు.

–కె.కమల్ కుమార్,
యూటిఎఫ్ ఏలూరు జిల్లా కార్యదర్శి

పొలసానిపల్లి ఉపసర్పంచిగా శ్రీనివాసరావు

శ్రీనివాసరావును అభినందిస్తున్న సర్పంచి, ఎంపిటిసి

భీమడోలు : పొలసానిపల్లి గ్రామపంచాయతీ ఉప సర్పంచిగా 11వ వార్డు సభ్యులు కోట శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి, దెందులూరు గ్రామపంచాయతీ విస్తరణ అధికారి ఎన్.తిరుపతి స్వామి తెలిపారు. ఈమేరకు ఎన్నికలను గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. నూతన గ్రామ ఉపసర్పంచిగా ఎన్నికైన కోట శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో ఉంగుటూరు ఎంఎల్ఎ పుప్పాల వాసుబాబు సహాయ సహకారాలు మరువలేనివన్నారు. గ్రామపంచాయతీ ఉత్తమ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్న గ్రామ సర్పంచి షేక్ రహీమాబేగం హసేన సేవలు అభినందనీయమన్నారు. ఎంపిటిసి సభ్యులు ఎ.దేవీ నాగేంద్ర ప్రసాద్ సలహాలు, సూచనలతో విధులు నిర్వహిస్తానని తెలిపారు. వైసిపి మద్దతుతో ఉప సర్పంచిగా ఎన్నికైన శ్రీనివాసరావు ఎంపికకు సహకరించిన వారందరికీ గ్రామ సర్పంచి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల ధ్రువీకరణ పత్రాన్ని శిక్షణా ఉప కలెక్టర్ తిరుమాని పూజ అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ఎస్.రాగుర్‌తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు తమ విధులు, బాధ్యతలు పట్ల పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని, తద్వారా గ్రామపంచాయతీలకు ఉత్తమ పాలన అందుతుందని శిక్షణా సహాయ కలెక్టర్ పూజా తిరుమాని తెలిపారు.

వైసిపిలోకి వార్డు సభ్యులు

టిడిపి మద్దతుతో గ్రామంలోని రెండవ వార్డు సభ్యులుగా ఎంపికైన చెరుకూరి కమల సోమవారం వైసిపి మండల పార్టీ కన్వీనర్ రాయపాటి సత్య శ్రీనివాసరావు సమక్షంలో వైసిపిలో చేరారు. పార్టీలో చేరిన రెండవ వార్డు సభ్యులను వైసిపికి చెందిన గ్రామ సర్పంచి షేక్ రహీమా బేగం హసేన కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో దేవి, ప్రసాద్, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి : ఎంఎల్‌సి సాబ్జీ

ఉంగుటూరు : సమాజ అభివృద్ధికి కృషి చేసిన మహనీయులను ఆదర్శంగా తీసుకుని, విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకోవాలని టీచర్స్ ఎంఎల్‌సి షేక్ సాబ్జి తెలిపారు. ఉంగుటూరు మండలంలో మహనీయుల జీవిత స్ఫూర్తిని తెలిపే కృషి చేస్తున్న కమిటీ వారికి అభినందనలు తెలిపారు. మహనీయుల ఆశయాల ప్రచార కమిటీ, ఉంగుటూరు మండలం కమిటీ సోమవారం ఏర్పాటు చేసిన విద్యాలయాల సభలకు సాబ్జి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఉంగుటూరు జిల్లా పరిషత్ హైస్కూల్ సభకు ప్రధాన ఉపాధ్యాయురాలు తోట మీనాకుమారి అధ్యక్షత వహించారు. సభలో మండల విద్యాశాఖ అధికారి కె.శ్రీనివాస్, ఎవిఆర్ విజ్ఞాన కేంద్రం కార్యదర్శి గుడిపాటి నరసింహారావు, మహనీయుల ఆశయ కమిటీ ఉంగుటూరు అధ్యక్షులు డాక్టర్ కొండా రవి, కార్యదర్శి యు.రాంబాబు, సభ్యులు డి.జోగి నాయుడు, సిహెచ్.శ్రీధర్ పాల్గొన్నారు. బొమ్మిడి జిల్లా పరిషత్ హై స్కూల్‌లో జరిగిన సభకు పి.శ్రీదేవి ప్రధానోపాధ్యాయులు అధ్యక్షత వహించారు. కైకరం హై స్కూల్‌లో జరిగిన సభకు ప్రధానోపాధ్యాయులు జి.ప్రసాద రావు అధ్యక్షత వహించారు. అక్కుపల్లి గోకవరం ప్రాథమికోన్నత పాఠశాలలో సభకు హెడ్ మాస్టర్ జి.ఆనందరావు అధ్యక్షత వహించారు. ఆయా సభలలో స్కూల్స్‌కు పొత్తూరి శ్రీనివాసరాజు సౌజన్యంతో మన్యం విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు చిత్ర పటాలు, అల్లూరి సీతారామరాజు జీవిత చరిత్ర పుస్తకాలు, ఎవిఆర్ విజ్ఞాన కేంద్రం ముద్రించిన మహనీయుల జయంతులు, వర్ధంతుల తేదీలు తెలియజేసే క్యాలెండరు హెడ్ మాస్టర్లకు అందజేశారు.

కైకరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో జీవి నరసింహారావు మాట్లాడుతూ మహనీయుల నుంచి మంచి గుణగణాలు, దేశభక్తిని నేర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం నాయకులు గుత్తికొండ కృష్ణ మాట్లాడుతూ సిపిఎం, ప్రజాసంఘాల ద్వార కైకరంలో ప్రజాసంఘాల భవనం ఏర్పాటు చేశామన్నారు. ఈ భవనంలో ఉచితంగా ట్యూషన్ క్లాసులు, కంప్యూటర్ క్లాసులు విద్యార్థులకు నిర్వహిస్తామని ఈ అవకాశం సద్వినియోగం చేసుకోమని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌలురైతు సంఘం కన్వీనర్ కొర్ని అప్పారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలు వేగవంతం

ఏలూరు: గృహనిర్మాణ పనులు వేగవంతం చేయాలని రాష్ట్ర గృహనిర్మాణశాఖ మేనేజింగ్ డైరెక్టర్ లక్ష్మీషా అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక జిల్లా హౌసింగ్ కార్యాలయంలో జిల్లాస్థాయి హౌసింగ్ అధికారులతో మండలాల వారీగా సమీక్ష చేశారు. ఈ సమావేశంలో లక్ష్మీషా మాట్లాడుతూ ఆరు మాసాల్లో 25వేల గృహాలు పూర్తిచేయాలన్నారు. ఈ సమావేశంలో గృహనిర్మాణశాఖ జిల్లా ఇంఛార్జి పిడి ఆర్.విజయరాజు, జిల్లాలోని గృహనిర్మాణానికి సంబంధించిన సహాయక ఇంజనీర్లు, డివిజన్ అధికారులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ బీమా కలిగి ఉండాలి

మండవల్లి: అతి తక్కువ ప్రీమియంతో లబ్ధిదారులకు బీమా రక్షణ కలుగుతుందని ఇండియన్ బ్యాంక్ మేనేజర్ బొంతు దుర్గారావు, ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక సభ్యులు ఎల్ఎస్ భాస్కరరావు స్పష్టం చేశారు. మండవల్లి సచివాలయంలో జీవన్ జ్యోతి బీమా యోజన ద్వారా వచ్చిన చెక్కును మండవల్లి సచివాలయంలో సర్పంచి మెండ ఝాన్సీ చేతుల మీదగా లబ్ధిదారులకు సోమవారం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకం, ప్రధానమంత్రి సురక్ష యోజన బీమా పథకాలకు మరేవి సాటి రావు అని అన్నారు. ప్రతి ఒక్కరూ బీమాలో చేరి ప్రమాద విపత్కర పరిస్థితులలో లబ్ధి పొందాలని వారు తెలిపారు. అనంతరం లబ్ధిదారి పట్టాపు ఉమారానికి రూ.2 లక్షల చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం రాజశ్రీ మెండా, సురేష్, వాలంటీర్ రాజ్యలక్ష్మి, వెలుగుమిత్ర ఎస్.ఝాన్సీ పాల్గొన్నారు.

నాయక్‌లకు ఎస్‌టి కుల ధ్రువపత్రాలు కోరుతూ ధర్నా

ప్రజాశక్తి – జంగారెడ్డిగూడెం

నాయక్‌లకు ఎస్‌టి కుల ధ్రువీకరణ పత్రాలు జారీచేయాలని కోరుతూ సోమవారం ధర్నా నిర్వహించారు. స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో కామవరపుకోట మండలంలో నాయక్‌లకు ఎస్‌టి కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలని కోరుతూ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ ఏలూరు జిల్లా కార్యదర్శి ఎ.ఫ్రాన్సిస్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎపి వ్యకాస జిల్లా అధ్యక్షులు ఎం.జీవరత్నం, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జి.సూర్యకిరణ్, సిఐటియు నాయకులు పి.సూర్యరావు పాల్గొన్నారు.

'మెడికల్ కాలేజీ సీట్ల అమ్మకం దుర్మార్గం'

ప్రజాశక్తి – కలిదిండి

రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటైన మెడికల్ కాలేజీ సీట్లను అమ్మకానికి పెడుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అత్యంత దుర్మార్గమని టిడిపి రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి అంద్రాజు శ్రీనివాసరావు తెలిపారు. టిడిపి ఆధ్వర్యంలో ప్రధాన సెంటర్ నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకూ ర్యాలీ నిర్వహించి, నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి మాజీ ఛైర్మన్ వల్లభనేని శ్రీనివాస చౌదరి, సర్పంచులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా సవరణలో జాగ్రత్తలు అవసరం

ప్రజాశక్తి – ఏలూరు

ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముకేశ్ కుమార్ మీనా జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఈ సందర్భంగా ముకేశ్ కుమార్ మీనా మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ఓటర్ల మార్పులు, తొలగింపులు సమయంలో సక్రమమైన రికార్డులను నిర్వహించాలన్నారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రతీ వారం సమావేశాలు నిర్వహించి క్షేత్ర స్థాయిలో సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, సంబంధిత సమావేశపు మినిట్స్‌ను ఎప్పటికప్పుడు పంపించాలని జిల్లా ఇంఛార్జి కలెక్టర్ లావణ్యవేణికి సూచించారు.

డాక్యుమెంటు పోయినది

ప.గో.జిల్లా, పెంటపాడు మండలం, దర్శిపర్రు గ్రామానికి చెందిన నిడదవోలు వెంకటరావు, తండ్రి: వెంకట స్వామికి చెందిన డాక్యుమెంటు నెం. 252/1989, 1/2 ఎకరా పొలానికి సంబంధించిన డాక్యుమెంటు ఇంటి నుండి జిరాక్సు సెంటరుకు వెళ్ళుచుండగా మార్గ మధ్యలో పోయినది. దొరికిన వారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.
సెల్: 94406 64586

KANAKADURGA FINANCE LIMITED
(RBI ద్వారా గుర్తింపు పొందినది)
బ్రాంచిఆఫీస్: ఏలూరురోడ్డు, లక్ష్మీథియేటర్ ఎదురు, జంగారెడ్డి గూడెం.
-1st ఫ్లోర్, సుబ్బారావుపేట,కమల హాస్పిటల్స్ ఎదురు, తాడేపల్లిగూడెం
-1st ఫ్లోర్, వెంకన్నప్రసాద్, కప్పల వెంకన్న సెంటర్, వేల్పూరు రోడ్డు, తణుకు.
-1st ఫ్లోర్, కన్యపురం రోడ్డు, వాసవి కన్యకా పరమేశ్వరి గుడి పక్కన, కొయ్యలగూడెం.
-1st ఫ్లోర్, జెడ్‌ఫ్యాక్టరీ ఎదురు, ఆర్ఆర్‌పేట, ఏలూరు.
-1st ఫ్లోర్, బస్టాండ్ ఎదురు, దేవరపల్లి
బంగారు వేలం ప్రకటన
ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 25-09-2023 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు 1039.10 గ్రాముల వస్తువులు కుదవపెట్టిన పాత బంగారం నగలు హెడ్డాఫీసు : డోర్ నెం.54-9-23, 100 అడుగుల రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7 నందు వేలం వేయబడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించ కోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిస్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాల్గొనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వెంటే తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.
ఆథరైజ్డ్ ఆఫీసర్
కనకదుర్గా ఫైనాన్స్ లిమిటెడ్
H.O. : 100 అ॥ రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7.
ELURU AREA CELL NO- 8074656196

మహారాజశ్రీ 10వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు మరియు SC, ST కోర్టు రాజమహేంద్రవరం

A.S.No.108/2019

Between:
1.Doddi Somaraju
2.Doddi Varalakshmi ...Plaintiffs
And
1.Gadde Venkateswara Rao and Others ...Defendants
D7.Goru Venu, S/o.Veerraju, Religion - Not Known, Aged 46 Years, D.No.1-4-19, Ashramam Road, Suryanaranapuram, Bhimavaram, W.G.District. ...7th Defendant

పై నెంబరు దావాలో 7వ ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు / నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పివేయుచున్నారు. కావున ది.8-9-2023 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పైకోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీకోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రాజమండ్రి బి.శ్రీనివాస్, అడ్వకేటు
తేది.1.9.2023 రాజమండ్రి.

పబ్లిక్ నోటీసు

నా క్లయింటు **చుండ్రు సూర్యనారాయణ (లేటు) గారి భార్య చుండ్రు శాంత కుమారి,** హౌస్ నెం. 20-148, అయ్యప్ప స్వామి గుడి వీధి, వేల్పూరు గ్రామం, తణుకు మండలం, ప॥గో॥జిల్లా. నా క్లయింటుకు సంబంధించి పబ్లిక్ నోటీసు జారీ చేయబడినది.

నా క్లయింటు చుండ్రు శాంతకుమారి ఈ క్రింది షెడ్యూలు క్రయ దస్తావేజు చుండ్రు (లేటు) కృష్ణ గారి కుమారులు 1) శేఖర్ కుమార్ 2) హరికుమార్ గార్ల ద్వారా ది.26-09-2001వ తేదీన తణుకు రిజిష్టరు వారి వద్ద క్రయం పొందిన డాక్యుమెంటు నెం.4229/2001. నేను మా అల్లుడు గారు అయిన నున్న దుర్గ రవి వరప్రసాద్ గారితో కలిసి ది.25-07-2023వ తేదీన బండిపై జిరాక్సు నిమిత్తం వెళుతుండగా మార్గం మధ్యలో పడిపోయినవి. ఆ డాక్యుమెంటు ఎవరికైనా దొరికిననూ లేక ఎటువంటి అభ్యంతరములు ఉన్ననూ ఈ ప్రకటన ఇచ్చిన 07 రోజులలోపు క్రింది అడ్రసుకు తెలియజేయగలరు.

షెడ్యూలు హద్దులు

ప॥గో॥జిల్లా, తణుకు మండలం, తణుకు సబ రిజిష్ట్రారులో చేరిన వేల్పూరు గ్రామ పంచాయితీ, రి.స.నెం. 159/2రు లోని నెం.59రు ప్లాటు దాఖలా అసిస్మెంటు నెం.2995రు తలుపు నెం.20-148 గల ఆర్.సి.సి.దావాకు హద్దులు: **తూర్పు:** గోస్తనది మెయిన్ కాలువ గట్టు అ॥25లు. **పడమర:** గుణ్ణం కాటం రాజు గారి స్థలం అ॥27.1/2. **ఉత్తరం:** పంచాయితీ వీధి అ॥49.1/2. **దక్షిణం:** నాగేశ్వరరావు గారి డాబా అ॥47.1/2. ఈ హద్దుల మధ్య చ॥గ॥141.1/2 లు చ॥మీ॥118ర్లు స్థలమున్న ఆర్.సి.సి.డాబా.

పమ్మి వి.నాగవీరభద్రుడు
అడ్వకేట్, తాడేపల్లిగూడెం, ప॥గో॥జిల్లా.
సెల్: 77023 11197

పత్రికా ప్రకటన

InThe Court Of The Senior Civil Judge Court :: Bhimavaram
I.A.No. 530/2023 in O.S.No. 16/2023

Plaintiff: Areti Aruna Kumari & another
AND
Defendants: Areti Bhavanarayanamma & anothers
Address of D-3:
Areti Vamsi Krishna, S/o. Areti Veera venkata Satya Sai, D.No. 12-3-13, Ayyagari Street, 16th Ward Gunupudi, Bhimavaram.

పై నెంబరు దావా వాది పైన తెలిపిన ప్రతివాదులపై కోర్టులో దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాతో పాటు Temparary Injuction నిమిత్తం ఐ.ఎ.నెం. 530/2023గా దాఖలు చేసియున్నారు. సదరు దావాలోను మీకు ఎన్ని పర్యాయములు ఐ.ఎ.లో నోటీసులు మరియు సమన్లు పంపించిననూ, ఉద్దేశపూర్వకంగా తీసుకొనియుండుట లేదు. మరియు సదరు దావా సమన్లు, ఐ.ఎ.లో నోటీసులు పోస్టల్ డిపార్టుమెంటు ద్వారా పంపించిననూ మీరు తీసుకొనియుండుటలేదు. అందువలన Substitute సర్వీసు ప్రకారం మీకు దావా సమన్లు మరియు నోటీసులు అమలు చేయుటకు కోర్టులో పిటీషను దాఖలు చేయగా కోర్టు వారు పేపరు పబ్లికేషన్ ద్వారా అమలు చేయమని ఆర్డరు వేసారు. కాబట్టి ది. 14-09-2023వ తేదీ ఉదయం గం॥10:30 ని॥లకు మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టులో హాజరయ్యి ఏమైనా ఆక్షేపణలు ఉన్న ఎడల పై కోర్టు వారి ఎదుట తెలియజేసుకొనవలెను. అట్లు హాజరుకానిచో మీకు పరోక్షంలో సదరు దావాను తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
వాయిదా : 14-09-2023

భీమవరం, 01-9-23. **పి.రాజారావు**, అడ్వకేట్, భీమవరం. సెల్: 94401 30111

IN THE COURT OF THE XI TH ADDL. DISTRICT JUDGE AT GUDIVADA
MVOP NO. 11/2022

Between :
Shaik Subhanbi & 3 others.... Petitioners
and
Vadavalli Subba Rao and 2 others ... Respondents
Respondent No.1 : 1) Vadavalli Subba Rao, S/o Sreenu, Hindu, aged 28 years Driver, R/o Perikigudem Village, Mandavalli Mandal, Krishna Dist.

పై నెంబరు ఎంవిఓపిని పిటీషనర్సు క్లెయిమ్ నిమిత్తం రెస్పాండెంట్స్ 1 టు 3 పైన దాఖలా చేసియున్నారు. ఫస్ట్ రెస్పాండెంట్ యొక్క హాజరు నిమిత్తం ది. 14-9-2023వ తేదీకి వాయిదా వేసినారు. ఉదయం 10-30 గం.లకు పై తేదీన పై కోర్టువారి ఎదుట హాజరై ఏమైనా ఆక్షేపణలున్న యెడల స్వయంగా గానీ, వకీలు గారి ద్వారా గానీ తెలుపుకొన వలయును. లేనియెడల సదరు ఎంవిఓపిని మీకు పరోక్షంగా తీర్మానించబడునని యిందుమూలంగా తెలియేయటమైనది.
(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
గుడివాడ **సిహెచ్.వెంకటరమణ,** అడ్వకేట్, గుడివాడ.
ది.4-9-2023 ఫోన్ : 99850 91910

బహిరంగ ప్రకటన

నా క్లయింట్స్ ఏలూరు జిల్లా, నూజివీడు మండలం, సుంకొల్లు గ్రామ కాపురస్తులు (లేటు) సింహాద్రి వెంకయ్య గారి కుమారులు 1) సింహాద్రి పూర్ణచంద్రరావు 2) సింహాద్రి వెంకటేశ్వరరావు అనువారల సంజాయిషీ పొంది ఈ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా,

దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి నా క్లయింట్స్ యొక్క పూర్వార్జితం ఆస్తులు అయియున్నవి. నా క్లయింట్స్ యొక్క తల్లిదండ్రుల మరణానంతరం నా క్లయింట్స్ ఏ విధమైన కుటుంబసభ్యుల ధృవీకరణ పత్రం తీసుకొనకుండానే లోగడనే మూజువాణీగా పార్టీషన్ చేసుకొని ఎవరివాటాలలో వారు నిరాటంకంగా స్వాధీన అనుభవములో వుంటూ ది.19-7-2023న మరియు ది.1-9-2014 నా క్లయింట్స్ ఇరువురూ దాఖలు దస్తావేజు 6539/2023 మరియు విక్రయ దస్తావేజు 6174/2014గా ఇతరులకు రిజిష్ట్రీ చేసియున్నారు. సదరు రిజిష్టర్ కాలంలో ఎటువంటి కుటుంబ సభ్యుల ధృవీకరణ సంబంధిత ఎంఆర్ఓ నుండి తీసుకోలేదని నా క్లయింట్స్ రిజిష్ట్రీ చేసిన దఖలు మరియు క్రయాలు చెల్లుబడు నిమిత్తం పైన పేర్కొన్న సింహాద్రి వెంకయ్యకు చట్టపరంగా వారసులు నా క్లయింట్ మాత్రమేనని మరి ఎవరూ లేరని ఇందుమూలంగా ఈ ప్రకటన ద్వారా తెలియజేయుచున్నారు. వేరే చట్టబద్ధ వారసులు వున్నచో ఈ ప్రకటన వెలువడిన నాటి నుండి వారంలోపు తెలియజేయగలరు. లేనియెడల తదుపరి వచ్చు క్లెయిమ్స్ నా క్లయింట్స్‌ను బైండు చేయజాలవు.

షెడ్యూలాస్తి
ఏలూరు జిల్లా, నూజివీడు సబ్ ఇలాకా, సుంకొల్లు గ్రామ ఆర్.ఎస్.నెం. 170/13 నందు గల 0.11 1/2 చ.గ. 556.6కు హద్దులు :
తూర్పు : ఆర్ అండ్ బి రోడ్డు
దక్షిణం : కె.వెంకటేశ్వరరావు ఇల్లు
పడమర : పసల చిన్నప్ప ఇల్లు
ఉత్తరం : సింహాద్రి రవికుమార్ ఇల్లు
రెండవ ఐటమ్ : ఏలూరు జిల్లా నూజివీడు మండలం, సుంకొల్లు గ్రామ ఆర్.యస్.నెం. 170/13 నందు గల చ.గ. 201కి హద్దులు :
తూర్పు : సింహాద్రి వెంకటేశ్వరరావు అండ్ ఇతరులు
దక్షిణం : సింహాద్రి పూర్ణచంద్రరావు స్థలం
పడమర : పసల చిన్నప్ప స్థలం
ఉత్తరం : ఆరేపల్లి వెంకటేశ్వరరావు స్థలం

ఇట్లు
రిమ్మనపూడి త్రినాథ్‌బాబు, న్యాయవాది,
43, శ్రీ అపార్ట్‌మెంట్స్, ఐటిఐ కాలేజీ ఎదురు, ఎల్ఐసి కాలనీ, విజయవాడ.
సెల్ : 988522 7650

PUBLIC NOTICE

Under the instructions of my client **CHUNDRU SANTHA KUMARI, W/o. Suryanarayana (Late),** H.No.20-148, Ayyappa Swami Temple Street, Velpuru (V), Tanuku (M), W.G.Dt.,

That my client had purchased the below schedule property (141.1/2) under a Regd. Sale Deed No.4229/2001 from 1) Chundru Sekhar Kumar 2) Chundru Hari Kumar had purchased the schedule mentioned property under a Regd. Sale Deed No. 4229/2001 which is the link document to my clients property that the Original Link Document No. 4229/2001 was lost as it was dropped some where on the road during his travel on bike form house to xerox xenter, velpur local area 25-07-2023. Some was not found after the returned to home. There are this public notice is issued to all that any body has costady of the said lost Original Link Document No. 4229/2001 (or) has claim right (or) objection over the below schedule property. They shall come forward with documentray proof within 07 days form the date of this notice to the undersigned etc it shall be deemed that there are not claims (or) objections over the blow schedule property and the transaction will be proceeded with the claims /objections will be received after the above said time, shall not be taken into consideration and will not bind over my chients right our the below mentioned schefule property.

SCHEDULE

Site measueing an extent 141.1/2 S.Y. together with R.C.C. House, D.No. 20-148, R.S.No. 159/2, Ayyappa Swamy Temple Street, Velpuru, Tanuku Mandal, W.G.Dist. ***East:*** Canal Road 25 Ft. (Gosthani Main Canal Bund 25 Ft) ***West:*** Site of Gunnam Katam Raju 27.1/2 Ft. ***North:*** Panchayath Veedhi 49.1/2 Ft. (Panchayat Street 49.1/2 Ft) ***South:*** Building of Nageswara Rao 47.1/2 Ft. (Daba Belongs to Nageswara Rao 47.1/2 Ft)

PAMMI V.NAGA VEERA BHADRUDU
Advocate, Tadepalligudem, W.G.Dt.
Cell: 77023 11197

NOTICE REGARDING LOST CERTIFICATE(S) OF AMARA RAJA BATTERIES LIMITED
#1-18/1, AMARINR, NANAKKAMGUDA, GACHIBOWLI, HYDERABAD-500032

We Satti Hemalatha and Satti balaji, Residing at H.No. 22B-12-27, Gadevari Street, Powerpet, Eluru, A.P - 534002. The registered holder(s) of the under mentioned shares held in the above said company, hereby give notice that the share certificate(s) in respect of the said shares have been lost and I have applied to the Company for issue of duplicate certificate(s).

Further, the said shares have been transfered to IEPF Authority, as the dividend amount remained unpaid.

Any person having any objection /claim in respect of the said shares should lodge such claims with the Company at its above referred address within 15 days from this date, else the Company will endorse to the IEPF Authority for releasing the said shares form their demat A/C to my /our demat account, without insisting for production of the original share certificates.

Folio No.	Certificate No.	Face Value	Distinctive Nos	Shares
00017823	39589	Rs.10	6624401-6624500	100
	39590		6624501-6624600	100
	684	Rs.2/-	14118906-14119405	500
	685		14119406-14119905	500
	2548		69580299-69580798	500

Eluru, 04-09-2023. **SATTI HEMALATHA, SATTI BALAJI**